# మోడీకి ఇష్టం మన్ కీ బాత్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 25:** ప్రధాని నరేంద్ర మోడీకి మన్ కీ బాత్ కార్యక్రమం ఎంతో ఇష్టమని నర్సాపురం పార్లమెంటు మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు అన్నారు. ఆదివారం మన్ కి బాత్ 113 వ కార్యక్రమం
సర్దార్ వల్లభాయ్ పటేల్ శక్తి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శక్తి కేంద్రం అధ్యక్షులు నరిశే సోమేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరిశే సోమేశ్వరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీజీ కీ ఇష్టమైన కార్యక్రమం మన్ కి బాత్ అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లో 750 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేపట్టడాన్ని ఆయన అభినందించారు.

పెన్ పవర్
9 YEAR ANNIVERSARY
ఉభయ గోదావరి
కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు

# భయం గుప్పెట్లో ఆర్టీసీ ప్రయాణికులు

**కండిషన్లో లేని బస్సులు గిరిజన గ్రామాలకు నడుపుతున్నారని ఆరోపణ.**



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 25:** ఏపీఎస్ఆర్టీసీ ఏలేశ్వరం డిపో కాలం చెల్లిన బస్సులను కొన్ని రూట్ లలో తిప్పుతుంది. దీంతో ప్రయాణికులు భయం గుప్పెట్లోనే పయనించవలసిన పరిస్థితి. ప్రైవేటు వాహనాల్లో పయనిస్తే సురక్షిత కాదన్నా ఆర్టీసీ డిపో భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తుంది. కానీ ఆచరణలో మాత్రం శూన్యం. ఆర్టీసీ బస్సులో కొన్ని రూట్లలో పయనిస్తే సురక్షితం గా వెళతామనే నమ్మకం ప్రజల్లో సన్నగిల్లుతుంది. దీనికి ఉదాహరణ ఏలేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రేవళ్ళ వయా ఏలేశ్వరం రాజమండ్రి రూట్ లో నడుస్తున్న పూర్తిగా కండిషన్లో లేని నడుపుతుండడం పట్ల ప్రయాణికులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ప్రయాణంలో చిన్నపాటి వర్షం కురిస్తే చాలు అందరూ తడిసి ముద్ద అవ్వాల్సిందే. రాజమండ్రి నుంచి ఏలేశ్వరం వరకు రూట్ బాగానే ఉంటుంది. అయినప్పటికీ స్పీడ్ బ్రేకర్ వస్తే మాత్రం బస్సు మొత్తం ఊగిపోతుంది. బస్సులో ఒక పా పార్ట్ కి మరో పార్ట్ కి సంబంధం లేకుండా ఊగిపోతుందని, బస్సులో ఏ పార్ట్ ఎప్పుడు ఊడి మీద పడుతుందో అని ప్రయాణికులు భయంతో బంబేలు ఎత్తిపోతున్నారు. ఇక బస్సులో ప్రయాణిస్తున్న వారిని సీట్లలో నుంచి ఒక్కసారి ఎత్తి కుదేస్తుంది ఇలాంటి బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించేది ఎట్లా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు? ఇక ఏలేశ్వరం నుంచి గుంటువానిపాలెం మీదుగా రేవల్ల వెళ్లాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవాల్సిందే. మండల పరిధిలోని రమణయ్యపేట గ్రామం మొదలు జె. అన్నవరం వరకు ఆర్ అండ్ బి రహదారి పెద్దపెద్ద గోతులతో, ఏది రోడ్డు ఏది గుంతో తెలియని పరిస్థితిలో ఉంది. ఈ రహదారిపై ఆర్టీసీ బస్సే కాదు కండిషన్ లో ఉన్న ప్రైవేటు వాహనమైన రోడ్డు గోతుల్లో చిక్కుకోవాల్సిందే. అలాంటి రూట్లో కండిషన్లో లేని ఆర్టీసీ బస్సులు నడిపితే ప్రయాణికుల సురక్షిత ప్రయాణానికి భరోసా ఏంటని ప్రశ్నిస్తున్నారు? బస్సు ప్రతి పార్ట్ ఊగిపోతున్న కండిషన్లో లేని ఇటువంటి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం వలన బస్సు కుదుపులకు ఒళ్ళు నొప్పులు, బస్సు శబ్దాలకు తలనొప్పి వచ్చి అనారోగ్యాల పాలవుతున్నామని, ఒకవేళ వైద్యం చేయించుకుని వస్తున్న పేషెంట్లు మళ్లీ పేషెంట్లుగా మారుతున్నారని ప్రయాణికుల ఆవేదన. ఏలేశ్వరం నుంచి గిరిజన ప్రాంతాలకు నడుపుతున్న ఆర్టీసీ సర్వీసులు కాలం చెల్లిన బస్సులతో నడుపుతున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈమధ్య ఏలేశ్వరం డిపో నుంచి గిరిజన ప్రాంతాలకు నడుపుతున్న ఆర్టీసీ బస్సులు రిపేర్లు వచ్చి దారిలో ఆగిపోవడం ప్రయాణికులు గంటలు తరబడి నిరీక్షించి పలు ఇబ్బందులకు గురికావడం తరచూ చూస్తూ ఉన్నాం. ఇకనైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఏ ప్రమాదము సంభవించక ముందే, కండిషన్లో ఉన్న బస్సులనే నడపాలని ప్రజలు కోరుతున్నారు.

# పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: మంత్రి నిమ్మల

## ముందుగా నాలుగు ఎమర్జెన్సీ వార్డులను సిద్ధం చేయాలంటూ అధికారులు ఆదేశం

## ఆసుపత్రి చుట్టూ మొక్కలు నాటి ఆహ్లాదకరంగా మార్చాలి

పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -25:
పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు ఆదేశించారు.
అదివారం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వార్డుల్లో పర్యటించి రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు. శిశువును ఎత్తుకుని ముద్దాడి అందుతున్న వైద్య సేవలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వందపడకల హాస్పిటల్ ప్రతి వార్డును పరిశీలించి, చుట్టూ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఇంజనీర్లు,వైద్యాధికారులకు మంత్రి దిశానిర్దేశం చేసారు. హాస్పిటల్ చుట్టూ మొక్కలు నాటి ఆహ్లాదకరంగా, సుందరీకరించాలన్నారు. ఈ సందర్భంగా పాత్రి కేయులతో మంత్రి మాట్లాడుతూ పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో పట్టణ పరిసర గ్రామాల ప్రజలందరికీ అన్ని వైద్య సేవలతో పాటు మెరుగైన వైద్య సేవలు అందేలా 1998 లో ముఖ్యమంత్రి చంద్రబాబు ముప్పయి పడకల హాస్పటల్ నుండి యాభై పడకల హాస్పిటల్ గా ఉన్నతీకరించి 2019 లో యాభై పడకల హాస్పటల్ నుంచి వంద పడకలకు నాబార్డు సాయంతో రూ 12.60 కోట్లు నిధులు మంజూరు చేయించామని స్పష్టం చేశారు. ఏడాది కాలంలో పూర్తి కావాల్సిన ఆస్పత్రి పనులు దురదృష్టవశాత్తు జగన్ అధికారంతో బిల్లులు సక్రమంగా చెల్లించని కారణంగా నిలిచిపోయాయన్నారు. ఆ నిధులు కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్యను క్రమం తప్పకుండా తిరిగినా నిధులు లేవని చెప్పేవారని మంత్రి విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి అధికారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పాలకొల్లు హాస్పటల్ పరిస్థితిని వివరించానని,ఆయన పెద్ద మనసుతో నిధులు మంజూరు చేశారని మంత్రి గుర్తు చేశారు. మన ప్రజా



ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారం వారం హాస్పిటల్ పరిశీలన, అధికారులతో సమీక్షతో వంద పడకల హాస్పిటల్ నిర్మాణంలో పురోగతి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. కనీసం ఈ లోపుగా క్రొత్త హాస్పిటల్ లో నాలుగు వార్డులు, ఒక ఆపరేషన్ థియేటరు సాధ్యమైనంత తొందరగా అప్పుజెప్పాలని అధికారులకు ఆదేశించామన్నారు. ఇన్ పేషెంట్లను తరలించి వైద్య సేవలు అందించాలని, పేషంట్ల భద్రత మన భాధ్యత అని మంత్రి తెలిపారు. క్రొత్త హాస్పిటల్ నిర్మాణం క్వాలిటీ ఉండాలని అధికారులకు ఆదేశించమన్నారు. పాలకొల్లు పట్టణ, చుట్టుపక్కల గ్రామాలు అవసరమైన వారికి డయాలసిస్ సెంటరుకు వెళ్లవలిస్తే ఏలూరు, తాడేపల్లిగూడెం, అమలాపురం వెళ్ళవలసి వచ్చేదని, దీనివల్ల పేషెంట్లకు, కుటుంబ సభ్యులకు డబ్బులు, సమయం వృధా అయ్యేదని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ హాస్పిటల్ లోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. పూర్తి మౌలిక సదుపాయాలతో త్వరలో వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభోత్సవం చేసుకుని, పాలకొల్లు పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి మెడికల్ కార్పొరేషన్ ఈ ఈ బి.వి.గిరి, డిఈ యం.శ్రీనివాస రెడ్డి, ఆసుపత్రి సూపరెంటు డా.ఓ రవి కుమార్, వైద్యులు వై.అనిత, సుధీరు, హేడ్ నర్సులు ఆశీర్వాదం, ఎస్తేరు, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి,పొట్నూరి శ్రీనివాస్, మహమ్మద్ జానీ, జక్కంపూడి కుమార్, చినమిల్లి గణపతి రావు, వట్టం గణేష్, మల్లంపల్లి పకీరు బాబు, జగ్గురోతు రాంబాబు, పీతల శ్రీనివాసు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, టెక్నికల్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవరం టోల్ గేట్ వద్ద బైఠాయించిన గ్రామస్తులు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 25:** కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ గేట్ వద్ద ఆదివారం గ్రామస్తులు జాతీయరహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొదిరెడ్ల సుబ్బారావు మాట్లాడుతూ తమ గ్రామంలో జాతీయరహదారి 16ను ఆనుకుని టోల్ గేట్ పక్కనే ఎస్సీపేట ఉంది. వర్షాకాలం వస్తే చాలు జాతీయరహదారిపై నీరంతా ఎస్సీపేటలో చేరుకుని ముంపుకు గురవుతుంది. జాతీయరహదారికి డ్రైనేజీ మార్గం కల్పించకపోవడంతోనే ఈసమస్య ఏర్పడుతుందన్నారు. భారీగా గ్రామస్తులు జాతీయరహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్ కు అంతరాయమేర్పడింది. ఈ విషయ తెలిసిన కిర్లంపూడి ఎస్ఐ సతీష్ సంఘటన స్థలానికి విచ్చేసి ఆందోళన కారులతో మాట్లాడారు. అనంతరం ఎస్ఐ, టోల్ మేనేజర్ చర్చలు జరిపారు. రెండు రోజుల్లో ఎస్సీపేట వద్ద రోడ్డు ఎత్తు పెంచుతామన్నారు. భవిష్యత్ లో డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు రుణాల మంజూరు: కలెక్టర్ నాగరాణి




- **జిల్లాలో 736 డ్వాక్రా సంఘాలకు రూ.90.51 కోట్ల రుణాల పంపిణీ**

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -25:** స్వయం సహాయక (డ్వాక్రా) సంఘం ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించారని లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకు రుణాలను పంపిణీ చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ "లఖ్ - పతి దీదీ' కార్యక్రమం లో భాగంగా మహిళలను సత్కరించే కార్యక్రమంలో భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లఖ్ - పతి దీదీ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయాలని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో కూడా మహిళలు ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే లక్ష రూపాయల నుండి రూ.10 లక్షల వరకు రుణాన్ని ఉపయోగించుకుని జీవనోపాధి పెంచుకునేలా చూడాలని, భారీ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం లేదా మహిళలకు అనువైన రంగంలో అభివృద్ధి సాధించేందుకు ఉన్న అవకాశాలను ఉపయోగించుకునే కార్యక్రమాన్ని చేపట్టడం చేయాలన్నారు. ప్రతి ఒక్క మహిళను లక్షాధికారులను చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 736 స్వయం సహాయక సంఘాల సభ్యులైన లఖ్ - పతి దీదీలకు రూ.90.51 కోట్ల బ్యాంకు రుణాల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లఖ్-పతి దీదీ అంటే ఒక లక్ష రూపాయలు (రూ.1,00,000) లేదా అంతకంటే ఎక్కువ వార్షిక కుటుంబ ఆదాయాన్ని ఆర్జించే ఒక స్వయం-సహాయక సంఘం సభ్యురాలని,

-4 లో

# మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 25** : మహిళా సంఘాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. లఖ్ పతీ దీదీ కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం మండల వెలుగు కార్యాలయంలో ఆదివారం డ్వాక్రా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ లఖ్ -పతి దీదీ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోదీ తీసుకురావడం జరిగిందని, ఈ కార్యక్రమం కింద అక్కచెల్లెమ్మలను లక్షాధికారులుగా చేయడంతో పాటు మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో కూడా మహిళలు ఆదాయాన్ని పెంపొందించుకోవాలని, ప్రభుత్వం అందించిన లక్ష రూపాయల రుణాన్ని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంచుకునేలా చూడాలన్నారు. భారీ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం లేదా మహిళలు తమకు నచ్చిన రంగంలో అభివృద్ధి సాధించేందుకు ఉన్న అవకాశాలను ఉపయోగించుకునేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్క మహిళను లక్షాధికారులుగా చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు తమ ఆదాయం కోసం మాత్రమే కాకుండా, స్థిరమైన జీవనోపాధి పద్ధతులు, వనరులను సమర్థవంతంగా నిర్వహించడం, మంచి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని,

-4 లో

## పంచాయితీలలో పివి టీజీ ల కోసం గ్రామసభలు

**వైరామవరం,పెన్ పవర్, ఆగస్టు 25:** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో పి వి టి జి ( కొండ రెడ్డి) కోసం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

పి వీ టీజీ లకు అవసరమైన మౌలిక వసతులు విద్యా, వైద్యం,మంచినీరు,రోడ్లు, విద్యుత్తు, పౌష్టికాహారం,గృహాల నిర్మాణం వంటి అంశాలపై గ్రామ సభలో ప్రజలతో చర్చించి ఆమోదంతో ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. ఈనెల 23వ తేదీ నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. 15 రోజుల తర్వాత ప్రణాళిక కు సంబంధించిన రిపోర్టులు జిల్లా కలెక్టర్, ఐ టి డి ఏ పి ఓ లకు పంపించాలన్నారు. ఈ గ్రామ సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలనిఅన్నారు.

## ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సూరిబాబుకు మాతృవియోగం

- ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సంతాపం



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -25:** పోడూరు మాజీ సొసైటీ అధ్యక్షులు, ఆచంట ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ వైసిపి సీనియర్ నాయకులు చేకూరి సూర్యనారాయణ రాజు (సూరిబాబు) మాతృవియోగం జరిగింది. సూరిబాబు తల్లి చేకూరి సూర్య కమలం (పుల్లాయమ్మ) (85) వృద్ధాప్యంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. చేకూరి సూర్య కమలం, రామకృష్ణంరాజు దంపతులకు ముగ్గురు కుమారులు నరసింహారాజు, సూరిబాబు సాయిబాబురాజు, కుమార్తె సరిపల్లి అన్నపూర్ణ, అల్లుడు సూర్యనారాయణరాజు మనవులు, మనవరాళ్లు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, జడ్పిటిసి సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఎంపీడీవో డి. సుహాసిని , వైస్ ఎంపీపీ ఎందుకు సీతారామరాజు, తదితరులు సూరిబాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ప్రజాప్రతినిధులు నివాళులు..

చేకూరి సూర్యకమలం భౌతికకాయాన్ని

పోడూరు సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు, , ఎంపిటీసీ సభ్యులు పోడూరి నాగరాజు, పోడూరి సాయిబాబా, ఏపీ విత్తనాభివృద్ధి శాఖ మాజీ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, వైసీపీ పార్టీ గ్రామ అధ్యక్షుడు, వైసిపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు రుద్రరాజు శివాజీరాజు, పాలా ఏడుకొండలు రుద్రరాజు, గజపతి కుమార్ రాజు, రాయుడు నాగరాజు, బండి సుబ్బరాజు, బండి పెద్దిరాజు, గంటా గిరిబాబు, వై.దొరబాబు, వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

## ఆర్థికంగా మహిళలు బలోపేతం అవ్వాలి



**పెనుమంట్ర, పెన్ పవర్, ఆగస్టు 25:** వెలుగు శాఖ ద్వారా పొందుతున్న బ్యాంక్ లింకేజీ రుణాలను మహిళలు స్వదినియోగం చేసుకోవాలని తెదేపా రైతు విభాగం. నియోజకవర్గ అధ్యక్షుడు వెలగల బుల్లిరామిరెడ్డి అన్నారు. బ్రాహ్మణ చెర్వులోని మండల సమాఖ్య కార్యాలయంలో వ్యాపార పరమైన రుణాలకు సంబంధించి మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఏపీఎం విజయకుమారి మాట్లాడుతూ సోమరాజు ఇల్లింద్రపర్రు, వెలగలవారిపాలెం, పొలమూరు, మాముడూరు, ఓడూరు, మార్టేరు గ్రామాల పరిధిలో మహిళల వ్యాపార అభివృద్ధికి లక్కపతిదీదీ కింద రూ.12 లక్షలను మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ కన్వీనర్ ప్రసాదరెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, కస్టర్ ఇన్చార్జి చింతపల్లి రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలకృష్ణకు స్వాగతం పలికిన బండారు,ఆర్.ఎస్, బి.శ్రీనివాస్ లు



**కొత్తపేట, పెన్ పవర్ ఆగస్టు 25:** పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ప్రముఖ సిద్ధాంతి కారుపర్తి నాగేశ్వరరావు కుమారుడు రిసెప్షన్ కొత్తపేట ఆర్ .స్ బీసీ కన్వెన్షన్ హాల్ నందు ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకకు ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు ఆయనకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరరావు,పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం,జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కరటూరి నరసింహారావు,స్థానిక సర్పంచ్ బూసి జయలక్ష్మి తదితరులు స్వాగతం పలికారు.

# లక్ పతి ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి





**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 25:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న లక్ పతి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ఏపీఎం జేమ్స్ ఆధ్వర్యంలో లక్ పతి దీదీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లైవ్ కార్యక్రమాన్ని మహిళలు వీక్షించారు. ఈ సందర్భంగా లక్ పతి దీదీ లకు సీఆర్పీలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ కలుముల అక్కమ్మ ,మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,టిడిపి అధ్యక్షుడు పాము అర్జున, బిజెపి అధ్యక్షుడు పోతురాజు, జనసేన అధ్యక్షుడు సిద్ధు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పావని, వివిధ పార్టీల నాయకులు వెంకటేశ్వర్లు దొర, గవరాజు, చిన్నారావు, భాను ప్రకాష్ ,వెలుగు సీసీలు, మండల సమైక్య ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గండి పోచమ్మ ఆలయం వద్ద మళ్లీ పెరిగిన గోదావరి వరద....





- రెండు అడుగుల మేరా పెరిగిన గోదావరి వరద..
- దర్శనాలు నిలిపివేస్తున్నట్లు వెల్లడించిన ఆలయ అధికారి..
- ఈవో లక్ష్మీ కుమార్..

**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు25.** మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద వరద నీరు తగ్గడంతో ఆలయం బయట పడింది. గత నెల రోజులుగా వరద నీటిలో పూర్తిస్థాయిలో అమ్మవారి ఆలయం నీటిలోనే ఉంది. గత వారం రోజులుగా గోదావరి వరద ప్రవాహం తగ్గడంతో ఆలయ పరిసరాల్లో వరద ప్రవాహానికి దెబ్బతిన్న తాటాకు పాకలు, రేకుల షెడ్లు, ఇల్లు, మునిగిపోయిన బోట్లు బయటకు కనిపిస్తున్నాయి. ఇది ఉండగానే మళ్లీ ఆలయం వద్ద ఆదివారం సుమారు రెండు అడుగులు మేరా గోదావరి పెరిగింది. మరి కొద్ది రోజులు, ఆలయం పూర్తిగా బయటపడే వరకు దర్శనాలు నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారి లక్ష్మీ కుమార్ తెలియజేశారు. పూర్తిగా వరద తగ్గి ఆలయం పూర్తిగా బయటపడే వరకు దర్శనాలకు ఎవరూ రావద్దు అని, భక్తులు గమనించాలని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.


# 147వ కళాకారుల సంఘ సభ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 25:**
రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం 147 నెల వారి సభ కార్యక్రమం డిఎస్ చెరువు సమీపంలోని వాణీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించారు

సంఘ అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ అధ్యక్షత వహించారు. సంఘానికి ఐదువేల రూపాయల చొప్పున వితరణ చేసి శాశ్వత గౌరవ సభ్యత్వం స్వీకరించిన సభ్యులలో పది మందికి ఈ సందర్భంగా గౌరవ సత్కారాలు వేశారు. కుంచెనపల్లికి చెందిన ప్రముఖ చిత్ర కారుడు ప్రత్తిపాటి రాజుకు కళా పురస్కారం, ఉత్తమ ఉపాధ్యాయులు, కాగుపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శీతాల సత్యనారాయణకు ఉత్తమ ఉద్యోగ సేవ పురస్కారం అందించారు. చోడగిరి శ్రీనివాస్, గుణ్ణం బుల్లబ్బాయి, అనుముల రాంబాబు, డాకే జోగి నాయుడు, ప్రత్తిపాటి అన్నవరం, ఏలూరి శ్రీను తదితరులు మాట్లాడారు. వ్యాఖ్యాత, నాయకులు సిరిమామిళ్ల పెద్దిరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ , కోశాధికారి బాబురావు, గౌరవ అధ్యక్షులు కవురు శారద, ఉపాధ్యక్షులు ఏలూరు జగదీష్, జెకే కృష్ణ సభ కార్యక్రమం నిర్వహించారు. పలుగు పట్టణానికి చెందిన సీనియర్ కళాకారిణి నడింపల్లి సత్యవతికి ఆర్థిక సత్కారం చేశారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకు రుణాల మంజూరు: కలెక్టర్ నాగరాణి



- 3 పేజి తరువాయి

ఈ ఆదాయం సగటు నెలవారీ ఆదాయం పదివేలు మించి ఉండేటట్టు, తద్వారా ఇది స్థిరంగా ఉంటూ, కనీసం నాలుగు వ్యవసాయ ఋతువులు మరియు/ లేదా వ్యాపారాలకు వర్తిస్తుందన్నారు. మహిళలు తమ ఆదాయం కోసం మాత్రమే కాకుండా, స్థిరమైన జీవనోపాధి పద్ధతులను (వ్యవసాయం లేదా వ్యవసాయేతర లేదా సేవల రంగం), వనరులను సమర్ధవంతంగా నిర్వహించడం మరియు మంచి జీవన ప్రమాణాన్ని మెరుగుపరుచుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు 3,517 లఖ్ – పతి దీదీల లక్ష్యం కేటాయించడం జరిగిందన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా కేటాయించిన లక్ష్యానికి చేరువ కావడం జరుగుచున్నదని తెలిపారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి సామాజిక పెట్టుబడి నిధి (%జ×ఖీ%) ద్వారా లఖ్ – పతి దీదీలకు ఆర్థిక సహాయం అందించి స్థిరమైన జీవనోపాధి కల్పించి లఖ్ – పతి దీదీ కావడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పండ్లతోటల పెంపకం, చేపల పెంపకం, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, నాబార్డు, పరిశ్రమల శాఖ, %=ఖణాజు%, తదితర శాఖలు సమన్వయం చేసుకొని లఖ్ – పతి దీదీలకు ఆర్థిక సహాయం చేసి మెరుగైన జీవనోపాధి కల్పించి నిర్దేశించిన లఖ్ – పతి దీదీలకు లక్షాధికారులను చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 736 స్వయం సహాయక సంఘాల లఖ్ – పతి దీదీలకు రూ.90.51 కోట్ల బ్యాంకు రుణాలకు సంబంధించిన చెక్ లను జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, డి ఆర్ డి ఏ పి.డి, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో జె.ఉదయ భాస్కర్ రావు, డీఆర్డీఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డి ఆర్ డి ఏ సిబ్బంది కుసుమ కుమారి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీనివాస ప్రసాద్, డి ఆర్ డి ఎ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- 3 పేజి తరువాయి

డ్వాక్రా మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం సుమారు రూ. 8 కోట్ల 50 లక్షల డ్వాక్రా చెక్కును మహిళా సమాఖ్యలకు ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, దేవళ్ళ సతీష్ , వెలుగు సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జీలుగుమిల్లి ఎస్సైగా పి నవీన్ కుమార్



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఆగస్టు 25** :జీలుగుమిల్లి ఎస్సైగా పి నవీన్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఏలూరు టౌన్ నుండి ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన వి చంద్రశేఖర్ కొయ్యలగూడెం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పి నవీన్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు. పేకాట, కోడి పందాలు ,మద్యం రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

# మెరిట్ విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 25:**కొవ్వూరు కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం అభ్యసిస్తూ ఉన్నత చదువులకు ఇబ్బంది పడుతున్న పెద్దేవం గ్రామానికి చెందిన మెరిట్, పూర్ విద్యార్థిని సిరిపల్లి భారతికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విద్యా నిధి నుంచి 15 వేల రూపాయల చెక్ అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ తెలిపారు. కష్టాలు, బాధలు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే సంస్థ ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. సంస్థ కన్వీనర్ చంద్రయ్య మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే మానవత ధ్యేయమని, ప్రస్తుత రెండు నెలల సమయం సంస్థకు సభ్యత్వాల నమోదు సమయమని మానవతావాదులందరూ స్పందించి రూ.600 చెల్లించి సంస్థ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, తిగిరిపల్లి దోసయ్య, పెమ్మాడి దుర్గాప్రసాద్, కొప్పాక వెంకటేశ్వరరావు, గెడ్డం సాయిబాబా, వీర్రాజు, టి.ఎన్.బి.గుప్తా, కొయ్య నాగరాజు, అడదాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి : దళిత సంఘాల డిమాండ్



**టి. నరసాపురం, పెన్ పవర్, ఆగస్టు 25:** దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులు పోలీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బంధంచర్లలో దళిత సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21న ఎస్సీ వర్గీకరణకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన బంద్ లో హెూటల్ మూసి బంద్ కు సహకరించాలని కోరిన యువకుడు పవన్ పై హెూటల్ యజమాని దివాకర్ అతని కుటుంబ సభ్యులు కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటనపై బాదితులకు అండగా నిలబడాల్సిన పోలీసులు బాదితులపైనే అక్రమ కేసులు బనాయించి ఉద్యోగాలు చేసుకుంటున్న, చదువుకుంటున్న యువకులను విచారణ పేరుతో వేదింపులకు గురిచెయ్యడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా అందరూ బంద్ కు సహకరించారని బందంచర్లలో బంద్ కు సహకరించకుండా దాడి చేసి హత్యాయత్నం చేస్తే నిందితులకు పోలీసులు సహకరించి కౌంటర్ కేసులు పెట్టించడం అన్యాయమన్నారు. దాడికి గురైన పవన్ కు న్యాయం చేయాలని దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లేని పక్షంలో జిల్లా, రాష్ట్ర దళిత సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరగకపోతే కేసులు ఉపసంహరించ కుంటే చలో టి. నరసాపురం పిలుపునిస్తామని పెద్ద ఎత్తున దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామన్నారు. ఉన్నతాధికారులు ఈ సంఘటనపై స్పందించి బాదితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు కల్వకుర్తి నాగేశ్వరావు, లంకపల్లి బాను, దళిత సంఘాల నాయకులు పోర్లపాటు బాబు, మద్ద ఆనంద్, దారా పేర్రాజు, జయపాల్ మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్రకు వెళ్లి తిరిగిరాని లోకాలకు..



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 25:**నియోజవర్గంలో అందరికీ సుపరితమైన పసుమర్తి చందు కిజికిస్తాన్ విహారయాత్రకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందారు. ఎంతో ఉత్సాహంగా అందరినీ కలుపుగోలుగా మాట్లాడే పసుమర్తి చందు ఇక లేరనే వార్త ఉమ్మడి పార్టీల నాయకులు పెదతాడేపల్లి గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మృతి పట్ల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చందు ఎంతో సౌమ్యుడుగా పేరుంది. పెద్ద తాడేపల్లి పంచాయ తీకి ఉపసర్పంచిగా, ఎంపిటిసిగా పని చేసిన ఆయన తాజాగా పంచాయతీ పాలకవర్గ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. ఆయన మృతికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, టిడిపి మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల వీర వెంకట సత్యనారాయణ, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి లక్ పతి ధీది పథకం





● ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 25:** మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారు లక్ పతి దీదీ పథకం మహిళల కోసం ప్రవేశ పెట్టడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. ఆదివారం స్థానిక ఐటిడిఏ సమావేశము హాల్లో మహిళా సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాలైన పథకాల ద్వారా అభివృద్ధి చెందే విధంగా లక్ పతి దిది పథకం కార్యక్రమం ప్రధానమంత్రి మహారాష్ట్ర జల్గావ్ నుండి లైవ్ లో నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని 11 మండలాల్లో లక్ పతి దీదీ పథకం ద్వారా ప్రతి మహిళ లక్షాధికారి అయ్యే విధంగా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ద్వారా ప్రతి గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలను గుర్తించడం జరిగిందన్నారు. మొత్తం 32200 మంది టార్గెట్ కు 24573 మంది మహిళలను ముందుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈపథకం ద్వారా ప్రతి కుటుంబంలో ఒక లక్ష రూపాయలు ఆదాయం వచ్చే విధంగా కనీసం నెలకు పదివేల రూపాయలు ఆదాయం కల్పించాలి.గ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన అదేవిధంగా లక్షాధికారిణి చేస్తే పిల్లల చదువులు ఆరోగ్యం మెరుగుపరచుకోవడం అదేవిధంగా రెండు సంవత్సరాలు దాటిన స్వయం సహాయ సంఘాలలో నిరుపేద మహిళలను గుర్తించి సుస్థిరమైన జీవనోపాదులు కల్పించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చేయుట, మానవ అభివృద్ధి, సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించుట అదేవిధంగా నిరుపేద మహిళలను లక్పతి దీదీ చేయుట కొరకు దత్తత తీసుకోవడం అదేవిధంగా వెనుకబడిన మహిళలను రిజిస్ట్రేషన్ నందు నమోదు చేసి డిజిటిలేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలోని నిరుపేద మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాదులు మెరుగుపరచడం, కొత్త జీవనోపాదులు గుర్తించడం, మిశ్రమ జీవనోపాధికి ప్రోత్సహించడం, వ్యవసాయంలో జీవనోపాదులు, గొర్రెలు, ఆవులు, పొట్టేలు, గేదెలు, పందులు, కోళ్ల ఫారాలు, చేపలు రొయ్యలు జీవనోపాదులు పొందవచ్చన్నారు. కుటుంబంలోని సభ్యులందరూ జీవనోపాధులలో పాల్గొనటం, నైపుణ్యానికి అవసరమైన శిక్షణ ఇవ్వటం, అవసరమైన రుణాలు మంజూరు చేయటం, క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయడం, మార్కెటింగ్ సదుపాయం కల్పించడం, ఇన్సూరెన్స్ కల్పించడం, ఉత్పత్తుల ప్యాకింగ్ చేయడం, బ్రాండింగ్ కల్పించడం, నాణ్యత కల్పించడం, సంబంధిత శాఖల తో అనుసంధనము ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు,ఏజెన్సీలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని మహిళా శక్తి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని మహిళా సంఘాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నది మండలాల వారిగా, గ్రామాల వారీగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది మన రాష్ట్రంలోని, ఢిల్లీలోని మహిళా సంఘాల శక్తి ఈవిధంగా అభివృద్ధి చేసుకుంటున్నది తెలిసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలోని చెడు వ్యసనాలకు యువత బలి కాకుండా మాదకద్రవ్యాలు ఎక్కడికి అక్కడ అరికట్టే విధంగా మహిళా సంఘాల కృషి చేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం వెలుగు ఏపీడి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రుణాలు వివిధ రకాలుగా పందువచ్చని ఆయన అన్నారు. మహిళా సంఘాలు అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు, మహిళా సంఘాలు అభివృద్ధి చేసుకొనే విధంగా మండల స్థాయిలో, గ్రామస్థాయిలో మహిళా సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా శిక్షణలు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం వెనుకబడిన మహిళా సంఘ సభ్యులను సిఆర్ పి లు సర్వే చేసిన పదిమందికి ప్రాజెక్ట్ అధికారి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా 1056 మందికి ఆరు కోట్ల పది లక్షల 40 వేల శ్రీనిధి చెక్కును, ఆరు కోట్ల 49 లక్షల 80వేలు చెక్కు బ్యాంకు లింకేజ్ ద్వారా 120 మహిళా సంఘాలకు, యన్ ఆర్ యల్ సి ఐ యఫ్ ద్వారా వై రామవరం మండలం, మారేడుమిల్లి మండలం మహిళా సంఘాలకు 20 లక్షలు చెక్కును ప్రాజెక్ట్ అధికారి సింహాచలం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డిపిఎంలు అపర్ణ, పరమేశ్వరరావు, ఏపిఎం అప్పారావు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలవల శ్రీ రామమూర్తి జీవితం స్ఫూర్తిదాయకం: మంత్రి నిమ్మల



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -25:**వలవల శ్రీరామమూర్తి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఆదివారం స్థానిక డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో వలవల శ్రీ రామ మూర్తి సంస్కరణ సభలో మంత్రి రామానాయుడు ముఖ్యఅతిథిగా హాజరై శ్రీరామమూర్తి జీవిత విశేషాలు ఫోటో ఎగ్జిబిషను మంత్రి ఆసక్తిగా తిలకించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి, మంత్రి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయన సేవలు భావితరాలవారికి తెలియ చెప్పే విధంగా నక్కల అవుట్ పాల్ స్లూయిజ్ గాని దొంగరావిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ ను గాని ఏదో ఒకదానికి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆయన పేరు పెట్టే భాధ్యత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 15 సంవత్సరాలు సర్వీసు ఉన్నను, వదులుకుని బడుగు,బలహీన వర్గాలు, కార్మిక కర్షక, సన్న, చిన్న కౌలు రైతులు, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా నిస్వార్థ ప్రజా సేవకులు అందించిన గొప్ప యోధుడు, ధన్యజీవి వలవల శ్రీ రామమూర్తి అని మంత్రి కొనియాడారు. సమాజానికి మంచి సేవలు అందించిన ప్రముఖులలో వలవల శ్రీరామ మూర్తి ఒకరు అన్నారు. ఆయన చనిపోయినా రెండు కళ్ళను దానం చేశారని, శరీరాన్ని మెడికల్ కాలేజీ విద్యార్థుల పరీక్షల కోసం ఇచ్చారంటే, అయన జీవితం పరమార్థం అయ్యిందని, ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా అందరి మనసులో సజీవంగా ఉన్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఇళ్ల వెంకటేశ్వరరావు ( ఐవి), మాజీ శాసనసభ్యులు దిగుబాటి రాజగోపాల్, మాజీ శాసనమండలి సభ్యులు మేకా శేషుబాబు, జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులు నాయుడు, నాయకులు మధ్యాహ్నపు బలరామ్,అరట్ల కట్ల రవి, కేతా సూర్యారావు, యర్రా అజయ్ కుమార్, కోనాల భీమారావు, పెనుమత్స సుబ్బరాజు, సీతారామ్, వలవల శ్రీరామమూర్తి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

# మండల జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం ఎంపిక - అధ్యక్షుడిగా వెంకటరమణ



**రంగంపేట,పెన్ పవర్,ఆగస్ట్ 25:**మండల జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గ ఏర్పాటు,ఆంధ్రప్రభ రిపోర్టర్ కుందేటి వెంకటరమణ యూనియన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా పల్లె జ్యోతి రిపోర్టర్ గరగడాల నాగేంద్రబాబు,మండల కార్యదర్శిగా వై ఎన్ సి న్యూస్ ఛానల్ రిపోర్టర్ డి. రాజేష్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులు మద్దూరి వీర వెంకట సుబ్రహ్మణ్యం( పెన్ పవర్), మడక అప్పాజీరావు (ఎం న్యూస్ ), తానంకి వేణు ( ఎస్పీ న్యూస్ ఛానల్), వడిసెల గోవిందు ( ఎన్ ఎస్ న్యూస్ ఛానల్ ), కురుకూరి మహేష్ కుమార్( ఎన్ ఎన్ ఎస్ న్యూస్ ), పల్లేటి సుందర్ రావు ( భారత్ 180), మిరియాల రాజ్ కుమార్ ( ఆర్ ఆర్ న్యూస్ ),చేబ్రోలు హరీష్ బాబు( పబ్లిక్ రిపోర్ట్ ఛానల్ ),ఈ సందర్భంగా అధ్యక్షులు కుందేటి వెంకట రమణ మాట్లాడుతూ నాయకులు,అధికారుల సహకారంతో ప్రజలతో మమేకమై జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.25:**మండలంలోని ములకనపల్లి,గ్రామంలో ఆదివారం ములకనపల్లి ఉద్యోగులు ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించడం జరిగింది.ఆత్మయ వీడ్కోలు సభలోములకనపల్లి ఉద్యోగులు మాట్లాడుతూ

1986 సంవత్సరంలో మొట్టమొదటి ఉపాధ్యాయ వృత్తి ని చేపట్టి గ్రామం లోని విద్యార్థుల ను తీర్చిదిద్దడమే కాకుండా గ్రామ యువకులకు అక్షరదీపం ద్వారా అక్షరమాల ను పరిచయం చేసి,వారికి అన్ని రంగాలలో దిశానిర్దేశం చేసిన మార్గదర్శకులు ఉపాధ్యాయులు సున్నం రాజులు వారి విద్యాబోధనలో ములకనపల్లి యువత వ్యవసాయం,ఉద్యోగం,రాజకీయం, ఆర్థిక,సామాజిక రంగాలలో ఎంతో ముందు ఉన్నామని, చెపుకోవడానికి వారి స్ఫూర్తి దాయకమేనని,మా స్ఫూర్తి ప్రాధాత సున్నం రాజులు,ములకనపల్లి గ్రామానికి సలహాలు, సూచనలు,అందించాలని,కొనియాడారు.ఈ కార్యక్రమంలో ములకనపల్లి గ్రామ ఉద్యోగులు,పండా రాఘవయ్య,నూనె రామకృష్ణ,నూనె ప్రసాద్,ఆసురాము,నూనె చిన్న బొజ్జి,నూనె జగదీష్,నూనె చిన్న ప్రసాద్,బొగ్గా నాగయ్య,నూనె సుధారాణి,జల్లి కృష్ణయ్య,నూనె రాజు,కారం రాందాస్,నూనె రాంబాబు,నూనె దూలమ్మ,గ్రామ సర్పంచ్ సలవం మారయ్య, గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 25:**ర్యాలి గ్రామంలోని స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద ఆదివారం అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గోపి కృష్ణుడు వేషధారణ పోటీలు విశేషంగా అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులచే ఉట్టి కొట్టే కార్యక్రమం అనంతరం ట్రెడిషనల్ షో నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్, అన్నపూర్ణ ,శ్యామ్ ,తేజశ్రీ, శ్రీకాంత్,మహాలక్ష్మి ,చిన్నారుల తల్లి తండ్రుల పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి 20వేలు రూ విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 25.** ర్యాలి గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని ఆలయం ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా భారతదేశ నలదిక్కుల నుండి కూడా భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం పొందుతారు. ఆదివారం వరంగల్ పట్టణానికి చెందిన తేజావత్ వెంకటరమణ సునీత దంపతుల కుమారులు నిఖిల్, యూఎస్ఏ నితిన్ లు జగన్మోహిని కేశవస్వామి గోపాల స్వామి లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహించే అన్నదాన పథకానికి 20,000 రూ, అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ అధికారి బి. శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలి: కొసిరెడ్డి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 25:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలో ఉన్న నూతన విద్యుత్ స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని సిపిఐ(ఎం ఎల్) వినోద్ మిశ్రా పార్టీ జిల్లా వ్యవస్థాపక కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక వినోద్ మిశ్రా నగర్లో ఆదివారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ పంపు సెట్లకు,నివాస గృహాలకువిద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది అన్నారు. మనకు తెలియకుండానే సెల్ఫోన్ రీఛార్జ్ పేరిట పెద్ద దోపిడీ జరుగుతుందని అలాగే విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతారు అన్నారు. కావున ప్రజలు ఎక్కడికక్కడ తమ ఇళ్లలో స్మార్ట్ మీటర్ల బిగింపునకు ప్రతిఘటించాలని సిపిఐ ఎంఎల్. ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అదానీ, షిరిడి సాయి తదితర కంపెనీలకు వాటి పంపిణీ కాంట్రాక్టులను కట్ట బెట్టిందని గణేష్ ఆరోపించారు.స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని అన్నారు. గతలో తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను వ్యతిరేకించి, హైకోర్టులో పిటీషన్లు వేసిన విషయాన్ని గుర్తుచేశారు.నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆ ఒప్పందాలను రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.వ్యవసాయ పంపు సెట్లకు ముందుగా బిగించి,ఆతర్వాత నివాస గ్రుహాలకు మీటర్లు బిగించే ప్రక్రియకు సిద్ధమౌవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి దశలో వ్యవసాయం పంపు సెట్లకు బిగించి తరువాత క్రమంగా ఉచిత విద్యుత్తుకు ఎసరు పెట్టే ప్రమాదం తెస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ధళితులు గిరిజనలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.నివాస గృహాలకు మీటర్లతో ప్రీపెయిడ్లో విద్యుత్ వాడే సమయాన్ని బట్టి సెల్ ఫోన్ టివి రీచార్చి పద్దతిలో రీచార్చి చేసుకోవడంతో పాటు అదనపు చార్జీలు, మీటర్ల ఖర్చును వినియోగదారులపై వాయిదాల పద్దతి వివిధ రూపాల్లో భారం వేస్తారని వివరించారు. కోట్లాది రూపాయల ప్రజాధనం మీటర్ల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాట తప్పి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి పోయిందని స్పష్టంగా అర్ద మౌతుందని ఆరోపించారు. గతంలో వ్యతిరేకించిన స్మార్ట్ మీటర్ల ఇప్పుడు కొనసాగించడం అంటే వాగ్దానాన్ని తుంగ లోకి తోక్కడమేనని అన్నారు. బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు కల్పించే ఉద్దేశం తోనే కేంద్రం స్మార్ట్ మీటర్లను బలవంతంగా రాష్ట్రాలకు రుద్దు తోందన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు,నివాస గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వెంటనే నిలుపుదల చేయాలని,అలాగే ఆదాని, షిర్డీ సాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పం దాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండిగా బిగిస్తే ప్రజలు ఎక్కడి కక్కడ ప్రత్యేక ప్రతిఘటన కు పూనుకోని అడ్డు కోవాలని గణేష సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కందుల క్రాంతి కుమార్, మహిళా సంఘం నాయకురాలు గండేటినాగమణి, గుమ్మడి పాదాలమ్మ, గునాపు వరాలమ్మ పందిరి ధర్మరాజు, సందక లక్ష్మి ,కందుల వరలక్ష్మి, లోపింటి వరలక్ష్మి , పలప సుందరి, చాచేపల్లి సీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీవర్ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ నరసింహ నాయక్



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగష్టు 25 :** ఫీవర్ సర్వేను సమర్థవంతగా నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖాధికారులను డిఎంహెచ్ఓ డాక్టర్ జె. నరసింహనాయక్ ఆదేశించారు. మండల గ్రామాల్లో చదలాడ, తిరుపతి గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. డోర్ టు డోర్ ఫీవర్ సర్వే ఏవిధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ సర్వే విషయంలో అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే వైద్య శిబిరాలను నిర్వహించాలని, బృందాలుగా సర్వేను చేపట్టాలన్నారు. జ్వరంతో బాధపడే అనుమానితులను సమీపంలో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పి.సరిత, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు పంపిణీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 25:**రాబోయే వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏటా మాదిరిగానే ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తామని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్సులు పి. ఆర్. కృష్ణం రాజు, డాక్టర్ గాదిరాజు రంగరాజు తెలిపారు. ఆదివారం కలిగొట్ల లో జరిగిన సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. సమావేశానికి మండల ఛైర్మెన్ రుద్రరాజు యువరాజు అధ్యక్షత వహించారు. రాబోయే నెలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం శాఖా కారదర్శి రంగరాజు మాష్టర్ ను నాటక రంగం పరిశోధనలో డాక్టరేట్ వచ్చిన సందర్భంగా సత్కరించారు. ఈ సమావేశంలో కో ఛైర్మన్ దంగేటి రామలింగేశ్వరరావు, సాగిరాజు విజయ్, కె. నాగేశ్వరావు, మున్షి,సలహా బోర్డు సభ్యులు యశోద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మోక్షసాధన



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 25:** మంచి ఆలోచనలతో ప్రజలు భక్తి తత్వాన్ని గ్రహించాలని భగవద్గీత ప్రచార సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిఖార్జునస్వామి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని స్థానిక సత్తిరెడ్డిపేటలో గల భగవద్గీత నిలయంలో భక్తి రత్నమాల అనే ఆధ్యాత్మిక గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున స్వామి ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక చింతనతోనే మోక్షసాధన సాధిస్తారని, భక్తి మార్గమే ముక్తిమార్గమని అన్నారు. ప్రతీ సమస్యకు పరిష్కారం భక్తి మార్గమే చూపిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవాధ్యక్షుడు గోలి రామచంద్ర చౌదరి, ఉపాధ్యక్షుడు నేతి వీరభద్రరావు, కార్యదర్శి సత్యకుమార్, తాటికొండ వెంకటేశ్వరరావు, ఒబిలిశెట్టి వెంకటేశ్వరరావు, ఒబిలిశెట్టి నాగభూషణం, సామర్లకోట హిందూ ఐక్య వేదిక సభ్యులు జి.వి.కె.మోహనరావు, గంధం రామకృష్ణ, మారిన రాంబాబు, కె. అర్జునరావు, టి. సుదర్శనరావు ( గుడివాడ) ఎన్. వెంకటేశ్వరరావు (మేడపాడు), మహిళా సభ్యులు అంబిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 నుంచి 31 వరకు హాకీ పోటీలు



జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస రావు

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 25 :**హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 23 నుంచి 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస కుమార్ తెలిపారు.జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న హాకీ పోటీలను ఆదివారం జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(సాప్) ఆదేశాల మేరకు ఈ నెల 23 నుంచి 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 25, ఆదివారం డీఎస్ఏ లో పాఠశాల విద్యార్థులకు హాకీ పోటీలు నిర్వహించం జరిగిందన్నారు. 26న జిల్లా క్రీడా మైదానంలో(డీఎస్ఏ) ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయడం, ఫన్ గేమ్స్/ఉట్టి అడించడం, పిల్లలకు హాకీ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 27న డీఎస్ఏ, కేవీకేలో క్రీడలు ఇతర సరదా గేమ్ల నిర్వహణ. అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, హాకీ, వాలీబాల్, కబడ్డీ, పవర్ లిఫ్టింగ్, యోగా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, టెన్నిస్, క్యారమ్స్, పురుషులు , మహిళలకు టగ్ ఆఫ్ వార్, రైఫిల్ షూటింగ్, ఆర్చరీ (వయస్సు 18-40, 40-60, 60- 80 సంవత్సరాల వయస్సుల వారికి) ఆటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 28న డీఎస్ఏ లో 17 సంవత్సరాల వరకు ఉన్న బాలబాలికలకు పాఠశాల, ఇంటర్ కళాశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు ఆటల నిర్వహణ జరుగుతుందన్నారు. అదేవిధంగా 29న వెయ్యి మంది క్రీడాకారులతో ఉదయం 7లకు భానుగుడి నుంచి డీఎస్ఏ స్టేడియం వరకు 3%ఎఎ% ర్యాలీ, 9గంటలకు ధ్యాన్చంద్ విగ్రహానికి పూలమాల వేయడం, అనంతరం అతిథులకు సత్కారం, క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానోత్సవం, 10 గంటల నుంచి 4 గంటల వరకు క్రీడలు నిర్వహించాబడతాయని ఆయన తెలిపారు. 30న డిపార్ట్మెంట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెమీ ఫైనల్స్,
31న డిపార్ట్మెంట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫైనల్స్ , ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస కుమార్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ హాకీ కోచ్ పీబీ.నాగేంద్ర కుమార్, జిల్లా పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు వి.రవిరాజు, జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ రంగారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ వేషధారణ పోటీలు



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 25 :**స్థానిక స్పర్శ్ ప్రీమియం ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆదివారం బాలబాలికలకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వేత్త సత్య మౌలిక మాట్లాడుతూ దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ, ధర్మసంస్థాపన శ్రీకృష్ణావతార పరమార్థమని అన్నారు. ఇందుగలడు అందు లేదంటూ అంతటా శ్రీకృష్ణుడు ఉంటాడని అన్నారు.ఆయన నామస్మరణ జన్మజన్మల పాపాలను హరించే దివ్య ఔషధమని అన్నారు. విద్యార్థుల మనోవికాసానికి ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. బాల బాలికలకు పండగ విశిష్టతతో సంస్కృతి సంప్రదాయాలు నేర్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సత్య మౌలిక తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని బాలబాలికల్లో ఆధ్యాత్మిక భావాన్ని మరింత పెంచడానికి గాను వివిధ రకాల పోటీలు నిర్వహించామని అన్నారు. ఈ సందర్భంగా బాలి బాలికలకు శ్రీకృష్ణ వస్త్రధారణ, చిత్రలేఖనం, పాటలు, డాన్స్ తదితర పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, జి. కృష్ణమోహన్, ప్రసాద్ నాయుడు, ఎస్. శ్రీ నగేష్ , పె%శీ%డం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారి తనమే పోలీసు పని

కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 25 :**పోలీస్ ఎక్కడ పనిచేస్తున్న ప్రజలకు జవాబుదారీతనంగానే పనిచేయాలని, రాజకీయ ఒత్తిడిలకు భయపడకుండా పనిచేయటమే పోలీస్ శాఖ పని అని కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు తెలియజేశారు. ఆదివారం ఉదయం తన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ కాకినాడ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, గతంలో చిత్తూరు డిఎస్పి విజయనగరం ఏసీబీ డిఎస్పీగా పనిచేసి కాకినాడకు రావడం జరిగిందన్నారు. కాకినాడ ప్రజల శాంతి భద్రతల విషయంలో రాజు లేని పోరాటం చేయడం జరుగుతుందని, ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు భయపడి పని చేసే సమస్య లేదన్నారు. ప్రజలకు ఎస్ఎంఎస్ వచ్చిన నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తమకు న్యాయం జరగలేని పక్షంలో కాకినాడ డీఎస్పీ కార్యాలయంలో సంప్రదిస్తే వెంటనే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజల కోసమే పోలీస్ శాఖ, పోలీసులు ఉన్నారని నిత్యం ప్రజల కోసమే పని చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ సబ్ డివిజన్లో ఎటువంటి నేరాలు జరిగిన ఊరుకునే ప్రసక్తి లేదని, కాకినాడ నగరంలో ఉన్న పాత నేరస్థులకు హెచ్చరికలు జారీ చేశారు. నేరాలు విషయంలో రాజకీయ ప్రేమాయాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా పనిచేయటమే పోలీస్ శాఖ పని అన్నారు. కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ, రెండవ పట్టణ, ఒకటో పట్టణ సిఐలు, ఎస్ఐలు, ఎఎస్ఐలు, పోలీసు సిబ్బంది డిఎస్పీని మర్యాదపూర్వక కలిసారు.

## వెంకన్న ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 25:** ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానులతో ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు, తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి ఏడు వారాల నోము నోచుకుంటున్నారు.ఆదివారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమరావతి పట్టణానికి చెందిన పిసపాటి శ్రీరామ మూర్తి రేఖ సువర్చన దంపతులు ఆలయ అభివృద్ధి పనులకు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఈఓ కృష్ణ చైతన్య స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.



## 180 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



బొబ్బిలంక గ్రామ శివారులోపోలీస్ దాడులు




**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 25:** బొబ్బర్లంక గ్రామ శివారులో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో ఆదివారం ఆత్రేయపురం ఎస్సై ఎస్.శ్రీనివాస్ తన సిబ్బందితో దాడులు చేయగా 9 టిన్నుల బెల్లం ఊట,సుమారు 180 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసి త్వరలో ఈ అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేస్తావని ఎస్సై ఎస్. శ్రీనివాస్ తెలిపారు.

## టైపిస్టులు, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

- తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలంటూ రాష్ట్ర మంత్రి నిమ్మలకు వినతిపత్రం అందజేత

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -25:** జిల్లా టైపిస్టులు, కంప్యూటర్ ఆపరేటర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పాలకొల్లు కార్యాలయంలో ఆదివారం అసోసియేషన్ సభ్యులు మంత్రి రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందించి అసోయేషన్ నుండి వచ్చిన అర్జీగా భావించి స్పెషల్ గా తీసుకొని మన సమ్యస ను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళ్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్.సునీల్ కుమార్, డి. కృష్ణమోహన్,పి.శ్రీనివాస్, టీ.శ్రీనివాసరావు,జి శ్రీనివాస్, సీహెచ్. మురళీకృష్ణ తదితరులు మంత్రి రామానాయుడును కలిసిన వారిలో ఉన్నారు.



## గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సర్పంచ్ లు పనిచేయాలి :బయ్యే బాలాజీ



**పెనుమంట్ర, పెన్ పవర్,ఆగస్టు 25:**గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సర్పంచులు పనిచేయాలని పెనుమంట్ర మండలం బట్లమగుటూరు గ్రామ జనసేన అధ్యక్షుడు బయ్యే బాలాజీ కోరారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడు పౌరురాలు అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి గ్రామంలో అన్ని పార్టీల వారిని కలుపుకుని పని చేయాలన్నారు. గత వైఎస్ఆర్పిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ అజెండా పెట్టుకుని సర్పంచుల వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు. మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సర్పంచులకు పూర్వ గౌరవ వైభవం తెచ్చి సర్పంచులకు ప్రాధాన్యతను కల్పించి
పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు.